నమస్తే తెలంగాణ

www.ntnews.com



జనగామ మండలం చీటకోడూరు చెక్‌డ్యాం నుంచి రవాణా చేస్తున్న ఇసుక

# మానేరులో ఇసుక తవ్వకాలు చట్ట విరుద్ధం

- మైనింగ్, ఇరిగేషన్‌శాఖలకు ఎన్‌జీటీ 25 కోట్ల జరిమానా
- తీర్పు వెలువరించిన చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ బెంచ్

పెద్దపల్లి, మే 21(నమస్తే తెలంగాణ): డీసిలిటేషన్ పేరిట ఇసుక తవ్వకాలు చేపట్టడం చట్టవిరుద్ధమని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చెన్నై బెంచ్ మంగళవారం తీర్పు వెలువరించింది. కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల పరిధిలోని మానేరు నదీ తీరంలో నిర్మిస్తున్న చెక్‌డ్యాంల బ్యాక్ వాటర్ ఏరియాల్లో గల ఇసుకను తీసేందుకు ప్రభుత్వం 25 ఇసుక క్వారీలకు అనుమతి ఇచ్చింది. ఈ నిర్ణయంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పలువురు పర్యావరణ ప్రేమికులు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అయినప్పటికీ ఇసుక క్వారీల నిర్వహణ, డీసిలిటేషన్ ఆగకపోవడంతో తాజాగా చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ బెంచ్ సంచలన తీర్పును వెలువరించింది. అయితే.. ప్రభుత్వ యంత్రాంగం తీర్పు అమలులో నిర్లక్ష్యం వహించినందుకు ఇరిగేషన్, మైనింగ్ శాఖలకు చెరో రూ.25 కోట్ల జరిమానా విధించింది. మూడు నెలల్లోపు గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు చెల్లించాలని ఆదేశించింది. ఈ కేసు విచారణను సెప్టెంబర్ 23కు వాయిదా వేసింది.



జనగామ మండలం చీటకోడూరు చెక్‌డ్యాం నుంచి రవాణా చేస్తున్న ఇసుక

# ఇష్టారీతిన ఇసుక దందా

- వాగులు, వంకల్లో తోడేస్తున్న దళారులు
- రైతుల పేరిట అక్రమంగా రవాణా
- పట్టించుకోని అధికార యంత్రాంగం

జనగామ, మే 21(నమస్తే తెలంగాణ): జనగామ జిల్లాలో అక్రమార్కులు ఇసుకను అడ్డగోలుగా తోడేస్తున్నారు. రాత్రిపూట గుట్టుచప్పుడు కాకుండా ఇష్టారీతిలో ఇసుక దందాను కొనసాగిస్తున్నారు. నీటి జాడలు అడుగంటకుండా కాపాడే చెరువులు, కుంటలు, వాగులు, వంకల్లో ఉన్న ఇసుక మేటలను దళారులు రాత్రికి రాత్రే ఖాళీ చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాను ఆపాల్సిన సంబంధిత మైనింగ్‌శాఖ అధికారులతోపాటు రెవెన్యూ, పోలీసు యంత్రాంగం పట్టించుకోకపోవడం గమనార్హం. కొందరు ట్రాక్టర్ల యాజమానులతో కాంట్రాక్టర్లు కుమ్మకై యథేచ్ఛగా వాగుల నుంచి ఇసుక తవ్వుతున్నారు. జనగామ మండలం చీటకోడూరులోని ఫేస్ వన్ చెక్‌డ్యాం నుంచి హిటాచీ యంత్రం సహాయంతో రోజూ ఇసుకను తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలించి గ్రామ శివారులో డంపు చేస్తున్నారు. రాత్రి వేళలో జిల్లా కేంద్రం చుట్టుపక్కల గ్రామాలకు ఇసుకను అక్రమంగా తరలించి సొమ్ముచేసుకుంటున్నారు.

# కాంగ్రెస్ నేతల దుశ్చర్య

## పెద్దపల్లి జిల్లా నాగేపల్లిలో సులభ్ కాంప్లెక్స్ కూల్చివేత

### శిలాఫలకంపై బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధుల పేర్లు ఉండటమే కారణం

రామగిరి, మే 21: పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతలు విధ్వంసానికి పాల్పడుతున్నారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. మంగళవారం రామగిరి మండలం నాగేపల్లిలోని సులభ్ కాంప్లెక్స్‌ను కూల్చివేశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మంథని - పెద్దపల్లి ప్రధాన రహదారిలో నాగేపల్లి ఎక్స్‌రోడ్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సులభ్ కాంప్లెక్స్ నిర్మించారు. భవన శిలాఫలకంపై అప్పటి బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధుల పేర్లు ఉండటంతో వారి ఆనవాళ్లు ఉండొద్దనే ఒకే ఒక్క కారణంతో కక్షగట్టి మంగళవారం సులభ్ కాంప్లెక్స్‌ను కూల్చివేశారు. ఇదొక్కటే కాదని గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఇలాగే ధ్వంసం చేస్తూ రాక్షసానందం పొందుతున్నారని, అడిగేవారు లేరని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ప్రజలకు ప్రయోజనం చేకూర్చే పనులు చేయాల్సిన అధికార పార్టీ నాయకులు, ఇలా విధ్వంసానికి పాల్పడుతూ సంబురాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉన్నదని మండిపడ్డారు. అధికారులు, పోలీసులు వెంటనే స్పందించి సులభ్ కాంప్లెక్స్‌ను కూల్చిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత అందెశ్రీ, గేయానికి సంగీతాన్ని అందించిన మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణిని సన్మానిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, చిత్రంలో వేం నరేందర్‌రెడ్డి, అద్దంకి దయాకర్ తదితరులు

# పారిశ్రామికాభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడాలి

- టీఎస్‌ఐఐసీ అధికారులతో సీఎం సమీక్ష
- ప్రపంచంలోని అత్యుత్తమ విధానాలను అధ్యయనం చేయాలని సూచన

హైదరాబాద్, మే 21 (నమస్తే తెలంగాణ): పారిశ్రామిక అభివృద్ధిలో ప్రపంచ దేశాలతో తెలంగాణ పోటీపడేలా విధానాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (టీఎస్‌ఐఐసీ) అధికారులతో మంగళవారం సీఎం సమీక్ష నిర్వహించారు. పారిశ్రామిక అభివృద్ధికి పలు సూచనలు చేశారు. గత నిర్ణయాలు, పనుల పురోగతిపై అధికారులు సీఎంకు వివరించారు. టెక్స్‌టైల్స్‌కు సంబంధించి రాష్ట్రంలోని పవర్‌లూమ్, హ్యాండ్ లూమ్ కార్మికులకు ఉపయోగపడేలా కొత్త పాలసీని రూపొందించాలని సీఎం వారికి సూచించారు. పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి కొత్తగా ఆరు పాలసీలను రూపొందించనున్నట్టు అధికారులు తెలిపారు. ఎంఎస్ఎంఈ పాలసీ, ఎక్స్‌పోర్ట్ పాలసీ, న్యూ లైఫ్ సైన్సెస్ పాలసీ, రివైజ్డ్ ఈవీ పాలసీ, మెడికల్ టూరిజం పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీలను రూపొందిస్తున్నట్టు చెప్పారు. ఎన్నికల కోడ్ ముగిసేలోగా పారిశ్రామిక పాలసీలను పూర్తిస్థాయిలో రూపొందించాలని సీఎం ఆదేశించారు. ప్రపంచంలోని అత్యుత్తమ విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు.


రైల్వే మంత్రిత్వ శాఖ
(దక్షిణ మధ్య రైల్వే)
ప్రకటన
సికింద్రాబాద్, 02 మే 2024

**S.O. 1882(E)**–రైల్వే చట్టం, 1989లోని సెక్షన్ 2లో క్లాజ్ (37A) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని, అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో ప్రజోపయోగార్థం నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయుట కొరకు తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండ జిల్లాలో ప్రత్యేక రైల్వే ప్రాజెక్ట్‌గా ''హసన్‌పర్తి రోడ్డు –ఉప్పల్ స్టేషన్ల మధ్య L.C నం. 08 స్థానంలో ROB నిర్మాణం'' కొరకు భూ సేకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ప్రకటిస్తోంది.

[ఫైల్ నం. CW.Dy.CE/GS/SC/ROB/08/37A]
(డి. సుబ్రహ్మణ్యం) చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్/గతిశక్తి, సికింద్రాబాద్

రైల్వే మంత్రిత్వ శాఖ
(దక్షిణ మధ్య రైల్వే)
ప్రకటన
సికింద్రాబాద్, 02 మే 2024

**S.O. 1883(E)**–రైల్వే చట్టం, 1989లోని సెక్షన్ 2లో క్లాజ్ (37A) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని, అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో ప్రజోపయోగార్థం నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయుట కొరకు తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండ జిల్లాలో ప్రత్యేక రైల్వే ప్రాజెక్ట్‌గా ''హసన్‌పర్తి రోడ్డు–ఉప్పల్ స్టేషన్ల మధ్య L.C నం. 09 స్థానంలో ROB నిర్మాణం'' కొరకు భూ సేకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ప్రకటిస్తోంది.

[ఫైల్ నం. CW.Dy.CE/GS/SC/ROB/09/37A]
(డి. సుబ్రహ్మణ్యం) చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్/గతిశక్తి, సికింద్రాబాద్

రైల్వే మంత్రిత్వ శాఖ
(దక్షిణ మధ్య రైల్వే)
ప్రకటన
సికింద్రాబాద్, 02 మే 2024

**S.O. 1884(E)**–రైల్వే చట్టం, 1989లోని సెక్షన్ 2లో క్లాజ్ (37A) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని, అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో ప్రజోపయోగార్థం నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయుట కొరకు తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండ జిల్లాలో ప్రత్యేక రైల్వే ప్రాజెక్ట్‌గా ''హసన్‌పర్తి రోడ్డు–ఉప్పల్ స్టేషన్ల మధ్య L.C నం. 11 స్థానంలో ROB నిర్మాణం'' కొరకు భూ సేకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ప్రకటిస్తోంది.

[ఫైల్ నం. CW.Dy.CE/GS/SC/ROB/11/37A]
(డి. సుబ్రహ్మణ్యం) చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్/గతిశక్తి, సికింద్రాబాద్

రైల్వే మంత్రిత్వ శాఖ
(దక్షిణ మధ్య రైల్వే)
ప్రకటన
సికింద్రాబాద్, 30 ఏప్రిల్ 2024

**S.O. 1871(E)**–రైల్వే చట్టం, 1989లోని సెక్షన్ 2లో క్లాజ్ (37A) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని, అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో ప్రజోపయోగార్థం నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయుట కొరకు తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండ జిల్లాలో ప్రత్యేక రైల్వే ప్రాజెక్ట్‌గా ''హసన్‌పర్తి రోడ్డు–ఉప్పల్ స్టేషన్ల మధ్య L.C నం. 12 స్థానంలో ROB నిర్మాణం'' కొరకు భూ సేకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ప్రకటిస్తోంది.

[ఫైల్ నం. CW.Dy.CE/GS/SC/ROB/12/37A]
(డి. సుబ్రహ్మణ్యం) చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్/గతిశక్తి, సికింద్రాబాద్

రైల్వే మంత్రిత్వ శాఖ
(దక్షిణ మధ్య రైల్వే)
ప్రకటన
సికింద్రాబాద్, 02 మే 2024

**S.O. 1885(E)**–రైల్వే చట్టం, 1989లోని సెక్షన్ 2లో క్లాజ్ (37A) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని, అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో ప్రజోపయోగార్థం నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయుట కొరకు తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండ జిల్లాలో ప్రత్యేక రైల్వే ప్రాజెక్ట్‌గా ''ఉప్పల్–జమ్మికుంట స్టేషన్ల మధ్య L.C నం. 15 స్థానంలో ROB నిర్మాణం'' కొరకు భూ సేకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ప్రకటిస్తోంది.

[ఫైల్ నం. CW.Dy.CE/GS/SC/ROB/15/37A]
(డి. సుబ్రహ్మణ్యం) చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్/గతిశక్తి, సికింద్రాబాద్

రైల్వే మంత్రిత్వ శాఖ
(దక్షిణ మధ్య రైల్వే)
ప్రకటన
సికింద్రాబాద్, 02 మే 2024

**S.O. 1886(E)**–రైల్వే చట్టం, 1989లోని సెక్షన్ 2లో క్లాజ్ (37A) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని, అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో ప్రజోపయోగార్థం నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయుట కొరకు తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండ జిల్లాలో ప్రత్యేక రైల్వే ప్రాజెక్ట్‌గా ''ఉప్పల్–జమ్మికుంట స్టేషన్ల మధ్య L.C నం. 16 స్థానంలో ROB నిర్మాణం'' కొరకు భూ సేకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ప్రకటిస్తోంది.

[ఫైల్ నం. CW.Dy.CE/GS/SC/ROB/16/37A]
(డి. సుబ్రహ్మణ్యం) చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్/గతిశక్తి, సికింద్రాబాద్

రైల్వే మంత్రిత్వ శాఖ
(దక్షిణ మధ్య రైల్వే)
ప్రకటన
సికింద్రాబాద్, 02 మే 2024

**S.O. 1964(E)**–రైల్వే చట్టం, 1989లోని సెక్షన్ 2లో క్లాజ్ (37A) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని, అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో ప్రజోపయోగార్థం నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయుట కొరకు తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండ జిల్లాలో ప్రత్యేక రైల్వే ప్రాజెక్ట్‌గా ''ఉప్పల్–జమ్మికుంట స్టేషన్ల మధ్య L.C నం. 17 స్థానంలో ROB నిర్మాణం'' కొరకు భూ సేకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ప్రకటిస్తోంది.

[ఫైల్ నం. CW.Dy.CE/GS/SC/ROB/17/37A]
(డి. సుబ్రహ్మణ్యం) చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్/గతిశక్తి, సికింద్రాబాద్

రైల్వే మంత్రిత్వ శాఖ
(దక్షిణ మధ్య రైల్వే)
ప్రకటన
సికింద్రాబాద్, 30 ఏప్రిల్ 2024

**S.O. 1873(E)**–రైల్వే చట్టం, 1989లోని సెక్షన్ 2లో క్లాజ్ (37A) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని, అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో ప్రజోపయోగార్థం నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయుట కొరకు తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండ జిల్లాలో ప్రత్యేక రైల్వే ప్రాజెక్ట్‌గా ''ఉప్పల్–జమ్మికుంట స్టేషన్ల మధ్య L.C నం. 18 స్థానంలో ROB నిర్మాణం'' కొరకు భూ సేకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ప్రకటిస్తోంది.

[ఫైల్ నం. CW.Dy.CE/GS/SC/ROB/18/37A]
(డి. సుబ్రహ్మణ్యం) చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్/గతిశక్తి, సికింద్రాబాద్

రైల్వే మంత్రిత్వ శాఖ
(దక్షిణ మధ్య రైల్వే)
ప్రకటన
సికింద్రాబాద్, 02 మే 2024

**S.O. 1888(E)**–రైల్వే చట్టం, 1989లోని సెక్షన్ 2లో క్లాజ్ (37A) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని, అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో ప్రజోపయోగార్థం నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయుట కొరకు తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లాలో ప్రత్యేక రైల్వే ప్రాజెక్ట్‌గా ''ఉప్పల్–జమ్మికుంట స్టేషన్ల మధ్య L.C నం. 20 స్థానంలో ROB నిర్మాణం'' కొరకు భూ సేకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ప్రకటిస్తోంది.

[ఫైల్ నం. CW.Dy.CE/GS/SC/ROB/20/37A]
(డి. సుబ్రహ్మణ్యం) చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్/గతిశక్తి, సికింద్రాబాద్

రైల్వే మంత్రిత్వ శాఖ
(దక్షిణ మధ్య రైల్వే)
ప్రకటన
సికింద్రాబాద్, 30 ఏప్రిల్ 2024

**S.O. 1874(E)**–రైల్వే చట్టం, 1989లోని సెక్షన్ 2లో క్లాజ్ (37A) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని, అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో ప్రజోపయోగార్థం నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయుట కొరకు తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లాలో ప్రత్యేక రైల్వే ప్రాజెక్ట్‌గా ''జమ్మికుంట–బిసుగిరిషరీఫ్ స్టేషన్ల మధ్య L.C నం. 23 స్థానంలో ROB నిర్మాణం'' కొరకు భూ సేకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ప్రకటిస్తోంది.

[ఫైల్ నం. CW.Dy.CE/GS/SC/ROB/23/37A]
(డి. సుబ్రహ్మణ్యం) చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్/గతిశక్తి, సికింద్రాబాద్

రైల్వే మంత్రిత్వ శాఖ
(దక్షిణ మధ్య రైల్వే)
ప్రకటన
సికింద్రాబాద్, 02 మే 2024

**S.O. 1889(E)**–రైల్వే చట్టం, 1989లోని సెక్షన్ 2లో క్లాజ్ (37A) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని, అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో ప్రజోపయోగార్థం నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయుట కొరకు తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లాలో ప్రత్యేక రైల్వే ప్రాజెక్ట్‌గా ''బిసుగిరిషరీఫ్–పొత్కపల్లి స్టేషన్ల మధ్య L.C నం. 25 స్థానంలో ROB నిర్మాణం'' కొరకు భూ సేకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ప్రకటిస్తోంది.

[ఫైల్ నం. CW.Dy.CE/GS/SC/ROB/25/37A]
(డి. సుబ్రహ్మణ్యం) చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్/గతిశక్తి, సికింద్రాబాద్

రైల్వే మంత్రిత్వ శాఖ
(దక్షిణ మధ్య రైల్వే)
ప్రకటన
సికింద్రాబాద్, 30 ఏప్రిల్ 2024

**S.O. 1875(E)**–రైల్వే చట్టం, 1989లోని సెక్షన్ 2లో క్లాజ్ (37A) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని, అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో ప్రజోపయోగార్థం నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయుట కొరకు తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాలో ప్రత్యేక రైల్వే ప్రాజెక్ట్‌గా ''బిసుగిరిషరీఫ్–పొత్కపల్లి స్టేషన్ల మధ్య L.C నం. 27 స్థానంలో ROB నిర్మాణం'' కొరకు భూ సేకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ప్రకటిస్తోంది.

[ఫైల్ నం. CW.Dy.CE/GS/SC/ROB/27/37A]
(డి. సుబ్రహ్మణ్యం) చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్/గతిశక్తి, సికింద్రాబాద్


# రాష్ట్రంలో మద్యం కొరత లేదు

మొదటిపేజీ తరువాయి...

ఏది కోరుకుంటే.. దానికి ఇండెంట్ పెడతారని, వాటిని అడ్డుకునే హక్కు ప్రభుత్వానికి, నాయకులకు ఉండదని తెలిపారు. త్వరలో కొత్త మద్యం బ్రాండ్‌లను తీసుకొస్తున్నారనే వార్తను ఆయన ఖండించారు. తమకు లేని ఆలోచనను పుట్టిస్తున్నారని అన్నారు. కొత్త ప్రభుత్వంలో ఇప్పటివరకు ఎవరూ కొత్త మద్యం బ్రాండ్ ప్రవేశపెడతామని దరఖాస్తు కూడా చేసుకోలేదని చెప్పారు. మద్యం కొత్త పాలసీపై తాము ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టంచేశారు. బీర్లు దొరక్కపోవడానికి కంపెనీలకు పేమెంట్ లేటు కావడం కారణం కావొచ్చని, అందుకు గత ప్రభుత్వం ఇంకా డబ్బులు చెల్లింకపోవడమేనని అన్నారు. బీఆర్‌ఎస్ హయంలోనే రూ. 2 వేల కోట్లకు పైగా ఎక్సైజ్‌శాఖకు బకాయిలు ఉన్నాయని చెప్పారు. మద్యాన్ని బ్లాక్ చేయకుండా అన్ని తయారీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు పెట్టించినట్టు తెలిపారు. వాటిని ఎక్సైజ్‌శాఖ, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశామని చెప్పారు.

## ఎలక్షన్ కోడ్ తర్వాత ప్రక్షాళన

ఎన్నికల కోడ్ తర్వాత ఎక్సైజ్‌శాఖను పూర్తిగా ప్రక్షాళన చేస్తామని మంత్రి జూపల్లి చెప్పారు. కొన్నేండ్లుగా తిష్టవేసిన వారిని కూడా బదిలీ చేస్తామని అన్నారు. 'టానిక్'కు ఉన్న ట్యాక్స్ మాఫీని రద్దు చేశామని చెప్పారు. ప్రతిపక్షం తాగుడును పెంచమని అన్నట్టుగా మాట్లాడుతున్నదని ఆరోపించారు. ప్రభుత్వ మద్యం పాలసీ ఏదైనా ఉంటే క్యాబినెట్‌లో నిర్ణయిస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న మద్యం పాలసీని తీసుకొచ్చే ఆలోచన లేదని చెప్పారు. తాను మంత్రిగా ఉండగా ఎలాంటి తప్పులు జరగవని అన్నారు.

## నమస్తే'పై 100 కోట్ల పరువునష్టం దావా

తమ ప్రతిష్టను మకసబార్చే ప్రయత్నం జరుగుతున్నదని మంత్రి జూపల్లి అన్నారు. తప్పుడు వార్తలు రాయకుండా అడ్డుకొనేందుకు 'నమస్తే తెలంగాణ' దినపత్రికపై ఎక్సైజ్‌శాఖ ద్వారా రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా తప్పుడు కథనాలు రాయొద్దని మీడియాను హెచ్చరించారు. బీర్ల కొరతను తీర్చేందుకు, డిమాండ్‌కు తగ్గ ప్రొడక్షన్ కోసం ఫైల్ పంపితే.. ఎలక్షన్ కమిషన్ నిలిపివేసిందని చెప్పారు.



కొల్లాపూర్ మండలం యంగంపల్లి తండాలో వాటర్ ట్యాంకు, బోరును పరిశీలిస్తున్న మిషన్ భగీరథ అధికారులు

# పల్లెబాటలో అధికారులు

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు

నమస్తే ఎఫెక్ట్

కొల్లాపూర్ రూరల్, మే 21 : వేసవిలో తాగునీటి ఎద్దడిని అరికట్టేందుకు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. 'నీళ్లున్నా.. నల్లా రాదు' అన్న శీర్షికన మంగళవారం 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. వేసవిలో తాగునీటి ఎద్దడిని అరికట్టేందుకు మంగళవారం మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పల్లెబాటపట్టారు. నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి, కొల్లాపూర్ మండలాల పరిధిలోని పలు గ్రామాలను ఈఈ సుధాకర్ సింగ్, డీఈలు వెంకటేశ్వరరావు, మల్లేశ్వరరావు, ఏఈ రామాంజనేయులు సందర్శించారు. స్థానికంగా నెలకొన్న తాగునీటి ఎద్దడిపై, లీకేజీలపై ఆరా తీశారు. తాగునీటి ఎద్దడి లేకుండా మిషన్ భగీరథ పథకం ద్వారా శుద్ధమైన తాగునీరు అందిస్తున్నట్టు తెలిపారు. పీఆర్‌ఎల్‌ఐ ప్రాజెక్టు కారణంగా దెబ్బతిన్న పైప్‌లైన్లకు మరమ్మతులు చేపట్టినట్టు చెప్పారు. వేసవి ముగిసే వరకు నీటి ఎద్దడి తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని ఈఈ సుధాకర్‌సింగ్ అధికారులను ఆదేశించారు.

# త్వరితగతిన ఆలయ భూముల జియో ట్యాగింగ్

## అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్, మే 21 (నమస్తే తెలంగాణ): ఆలయ భూముల జియో ట్యాగింగ్ పనులను త్వరితగతిన చేపట్టాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ బొగ్గులకుంటలోని దేవాదాయ శాఖ కార్యాలయంలో ఉన్నతాధికారులతో మంగళవారం మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆక్రమణకు గురైన ఆలయ భూములను స్వాధీనం చేసుకునే దిశగా పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ చెప్పారు. ఆలయ భూముల వివాదాల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంతోపాటు, సమర్థులైన న్యాయ నిపుణులను నియమించాలని తెలిపారు. రాష్ట్రంలోని 15 వేల ఎకరాల భూములకు జియో ట్యాగింగ్ చేపట్టినట్టు అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. భూముల లీజు వివరాలపై ఆరా తీసిన మంత్రి బకాయిలన్నింటినీ త్వరగా రాబట్టాలని ఆదేశించారు. ధరణిలో భూముల వివరాలు నమోదయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, సంబంధిత ఆలయాల పేరిట పాస్ బుక్‌లు జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. ఆలయ భూముల్లో ఫంక్షన్‌హాళ్లు, ఇతర ప్రజోపయోగ నిర్మాణాలు చేపట్టడం ద్వారా భూములకు రక్షణతోపాటు, ఆదాయం సమకూరుతుందని, ఈ దిశగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఆలయాల స్థల పురాణం, ప్రాశస్త్యం తదితర వివరాలను తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తేవాలని సూచించారు. ఆషాఢ బోనాల కోసం మౌలిక సదుపాయాలను కల్పించాలని చెప్పారు. సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంతరావు, బ్రాహ్మణ పరిషత్ అడ్మినిస్ట్రేటర్ నర్సింహమూర్తి, ఇతర ఉన్నతాధికారులు, ప్రధాన ఆలయాల ఈవోలు పాల్గొన్నారు.

# ఐఐహెచ్‌టీలో అడ్మిషన్లకు సీఎం గ్రీన్‌సిగ్నల్

## పోచంపల్లిలో నాప్కిన్ల తయారీకి ఆమోదం • మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

హైదరాబాద్, మే 21 (నమస్తే తెలంగాణ) : పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్‌లో ఏర్పాటు చేసే ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ) సంస్థలో డిప్లొమా, డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024–25 సంవత్సరానికి మరమగ్గాలు, చేనేత మగ్గాల ఆధునీకరణకు, నేతన్నలకు సహాయం అందించాలని నిర్ణయించినట్టు చెప్పారు. ఇందుకు బీసీ వెల్ఫేర్‌శాఖ ద్వారా కేటాయించిన రూ.400 కోట్ల బడ్జెట్‌ను వినియోగించేందుకు సీఎం అంగీకరించినట్టు వెల్లడించారు. టెస్కో ద్వారా శానిటరీ నాప్కిన్ల తయారీ పరిశ్రమను పోచంపల్లిలో నెలకొల్పేందుకు సీఎం ఆమోదం తెలిపారని తెలిపారు. బాలికలు రుతుక్రమ సమయంలో బడికి హాజరుకాకపోవడాన్ని తగ్గించేందుకు సానిటరీ నాప్కిన్లు స్వయం సహాయక సంఘాల ద్వారా సరఫరా చేయాలని నిర్ణయించినట్టు వివరించారు. అన్ని ప్రభుత్వ శాఖల ఉంచి టెస్కోకు రావాల్సిన బకాయిల విడుదలకు సీఎం అంగీకరించారని మంత్రి తుమ్మల తెలిపారు.

# కవితపై చార్జిషీట్‌పై 29న నిర్ణయం

హైదరాబాద్, మే 21(నమస్తే తెలంగాణ): ఢిల్లీ మద్యం విధానం కేసుకు సంబంధించి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సహా ఐదుగురు నిందితులపై ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీటును పరిగణనలోకి తీసుకునే అంశంపై న్యాయస్థానం ఈ నెల 29న తీర్పు వెలువరించనున్నది. ఈడీ వేసిన సప్లిమెంటరీ చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోవాలా.? లేదా అన్నదానిపై రౌస్ ఎవెన్యూ సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం తుది నిర్ణయం తీసుకోనున్నది. ఈనెల 28న ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌పై ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీట్‌పై వాదనలు జరుగనున్నాయి.

# జూనియర్ డాక్టర్ల సమ్మె విరమణ

హైదరాబాద్, మే 21 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నుంచి చేపట్టనున్న సమ్మెను విరమిస్తున్నట్టు జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ (జూడా) మంగళవారం ప్రకటించింది. తమ డిమాండ్ల పరిష్కారానికి ఉన్నతాధికారుల నుంచి సానుకూల స్పందన రావడంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసినట్టు తెలిపింది.



పోలీస్ స్టేషన్ ఎదుట మహిళలతో కలిసి ఆందోళన చేస్తున్న ఎస్సై నాగరాజు భార్య

# కొమురవెల్లి ఠాణా ఎదుట ఎస్సై భార్య ఆందోళన

కొమురవెల్లి, మే 21 : సిద్దిపేట జిల్లా కొమురవెల్లి పోలీస్‌స్టేషన్ ఎదుట ఎస్సై నాగరాజు భార్య మానస మంగళవారం రాత్రి పలువురు మహిళలతో కలిసి ఆందోళనకు దిగారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. కొమురవెల్లి ఎస్సై నాగరాజు తనను ఎస్సై కాకముందే సంప్రదాయబద్ధంగా పెండ్లి చేసుకున్నట్టు మానస తెలిపారు. రెండేండ్ల క్రితం తనను కరీంనగర్‌లో నివాసం ఉంచాడని, విడాకులు ఇవ్వాలని రెండు నెలల క్రితం తనను కొట్టి పిల్లలను తీసుకువచ్చినట్టు ఆరోపించారు. తాను కొమురవెల్లికి వచ్చిన తర్వాత నాగరాజు మరో అమ్మాయిని పెండ్లి చేసుకున్నట్టు తెలిపారు. నాగరాజుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భర్త తన ఫోన్ నంబర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాడని ఆరోపించారు. తాను విడాకులు ఇవ్వనని, ఉన్నతాధికారులు తనకు పిల్లలను ఇప్పించి న్యాయం చేయాలని మానస వేడుకున్నారు. ఈ విషయమై ఎస్సై నాగరాజును వివరణ కోరడానికి 'నమస్తే' ప్రయత్నించగా సెలవులో ఉండటంతో అందుబాటులోకి రాలేదు.

# 10 వర్సిటీలకు ఇన్‌చార్జి వీసీల నియామకం

*హైదరాబాద్, మే 21 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని 10 యూనివర్సిటీలకు ఇన్‌చార్జి వీసీలుగా సీనియర్ ఐఏఎస్‌లను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. 2019లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఐఏఎస్‌లను ఇన్‌చార్జి వీసీలుగా నియమించినప్పుడు ఇదే కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇన్‌చార్జి వీసీల నియామకాన్ని పూర్తిగా తప్పుబట్టింది. రెగ్యులర్ వీసీలను నియమించాలని గొంతుచించుకున్నది. ఇన్‌చార్జిలకు బదులు రెగ్యులర్ వీసీలను నియమించాలని డిమాండ్ చేసింది. ఇవన్నీ వదిలేసి కాంగ్రెస్ ప్రభుత్వం మంగళవారం 10 యూనివర్సిటీలకు ఐఏఎస్‌లను ఇన్‌చార్జి వీసీలుగా నియమించింది. రెగ్యులర్ వీసీల నియామకం కోసం జనవరిలోనే నోటిఫికేషన్ జారీచేసి ఆశావహుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. సెర్చ్‌కమిటీలు వేయాల్సిన తరుణంలో అనవసరపు అనుమానాలతో కాలాయాపన చేసింది. తర్వాత ఎన్నికల కోడ్ రావడంతో ప్రక్రియ మొత్తానికే బ్రేకులు పడ్డాయి. కొత్త వీసీల నియామకానికి ఎన్నికల సంఘం ఇటీవల గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వం సెర్చ్‌కమిటీలను నియమిస్తూ జీవోలు జారీ చేసినా కమిటీ సమావేశాల నిర్వహణకు ఇప్పటి వరకు ముహూర్తం కుదరలేదు.*

### యూనివర్సిటీలవారీగా ఇన్‌చార్జి వీసీలు

| వర్సిటీ | వైస్ చాన్స్‌లర్ |
|---|---|
| ఉస్మానియా | దానకిషోర్ |
| కాకతీయ | వాకాటి కరుణ |
| జేఎన్టీయూ | బుర్రా వెంకటేశం |
| మహాత్మాగాంధీ | నవీన్‌మిట్టల్ |
| శాతవాహన | సురేంద్రమోహన్ |
| తెలంగాణ | సందీప్‌కుమార్ |
| బీఆర్ అంబేద్కర్ | ఎస్‌ఏ ముర్తుజా రిజ్వీ |
| తెలుగు వర్సిటీ | శైలజా రామయ్యర్ |
| పాలమూరు | అహ్మద్ నదీం |
| జేఎన్‌ఎఫ్‌ఏయూ | జయేష్ రంజన్ |